హుజూరాబాద్‌టౌన్: 11వ వార్డులో ఓటు అభ్యర్థిస్తున్న నాయకులు



జమ్మికుంట: ఆబాదిలో ప్రచారం చేస్తున్న కౌశిక్‌రెడ్డి సోదరుడు ప్రతీక్‌రెడ్డి

గడప గడపకూ బీఆర్ఎస్

- ముమ్మరంగా గులాబీ శ్రేణుల ఎన్నికల ప్రచారం
- కారుగుర్తుకు ఓటేయాలని ప్రజలకు విజ్ఞప్తి

వీణవంకలో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి అన్నయ్య పాడి కార్తీక్‌రెడ్డి

వీణవంక, నవంబర్ 22: హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డికి మద్దతుగా ఆయన అన్నయ్య పాడి కార్తీక్‌రెడ్డి మండల కేంద్రంలో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గడపగడపకూ వెళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిన సంక్షేమ పథకాలతో పాటు, మ్యానిఫెస్టోలో ప్రకటించిన సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించారు. ప్రజల మధ్యలో ఉంటూ ప్రతి గడపకూ సంక్షేమ పథకాలను అందజేస్తున్న పాడి కౌశిక్‌రెడ్డిని గెలిపించాలని, హుజూరాబాద్ గడ్డపై గులాబీ జెండా ఎగురవేయాలని పాడి కార్తీక్‌రెడ్డి కోరారు. అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డికి వీణవంక నుంచి 3 వేల మెజార్టీ తీసుకురావడానికి కృషి చేస్తామని సర్పంచ్ నీల కుమారస్వామి, వైస్ ఎంపీపీ రాయిశెట్టి లత–శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు తాళ్లపెల్లి మహేందర్, ఉపసర్పంచ్ వోరెం భాను చందర్, వార్డు సభ్యులు, నాయకులు నీల మొండయ్య, సుజ్జు, రాయిశెట్టి సంపత్, భిక్షపతి, కృష్ణచైతన్య, మోటం రాజు, యాసిన్, ముజఫర్, నీల శ్రీకాంత్, రవి, దాసారపు ఓదయ్య, క్రాంతి, వోరెం మధు, గెల్లు కొమురయ్య, గెల్లు మల్లయ్య, రాములు, రాజమల్లయ్య, భాస్కర్, సాగర్, లింగయ్య, సదయ్య, సారయ్య, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

హుజూరాబాద్‌లో..

హుజూరాబాద్‌టౌన్, నవంబర్ 22: పట్టణంలోని 11వ, 12, 13వ, 17వ, 21, 23వ, 25వ వార్డుల్లో కౌన్సిలర్ల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారంలో పాల్గొన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి సీఎం కేసీఆర్‌కు కానుకగా ఇవ్వాలని ఓటర్లను కోరారు. ప్రచారంలో ఆయా వార్డుల కౌన్సిలర్లు దండ లక్ష్మి, తొగరు సదానందం, కొండ్ర జీవితానరేశ్, ఎండీ ఉజ్మానూరిన్, మంద ఉమాదేవీరమేశ్, మొలుగు సృజనాపూర్ణచందర్, వెన్నంపల్లి కిషన్, 11వ వార్డు అధ్యక్షుడు గోస్కుల వీరయ్య, యూత్ అధ్యక్షుడు శ్రీకాంత్, బీఆర్ఎస్‌వీ అధ్యక్షుడు వినయ్, అనిల్, అంజి, యాదగిరి, రాఘవరెడ్డి, రమేశ్, రాకేశ్, అజయ్, కార్తిక్, 23వ వార్డులో మొలుగు పూర్ణచందర్, రాజు, మహేశ్, సురేశ్, రవి, రమేశ్, 5వ వార్డులో కౌన్సిలర్ రాజుతో పాటు వార్డు అధ్యక్షుడు పంజాల హరీశ్‌గౌడ్, నాయకులు సాయికృష్ణ, పంజాల శ్రీధర్‌గౌడ్, కొలిపాక రవి, కెక్కర్ల సారయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇల్లందకుంటలో..

ఇల్లందకుంట, నవంబర్ 22: మండలంలోని వంతడుపుల, సిరిసేడు, ఇల్లందకుంట, టేకుర్తి, మర్రివాణిపల్లి తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డికి మద్దతుగా బుధవారం పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా గడపగడపకూ వెళ్లి కారుగుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఇక్కడ జడ్పీ చైర్‌పర్సన్ విజయగణపతి, గ్రామ సర్పంచులు కంది దిలీప్ రెడ్డి, వనమాల వాసు, రాజిరెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కందాల కొమురెల్లి, గ్రామ శాఖ అధ్యక్షులు తిరుపతిరెడ్డి, కందాల విక్రమ్, ఉపాధ్యక్షులు పోచాలు, కుమార్, బీఆర్ఎస్ నాయకులు రాంరెడ్డి, రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్, కొమురయ్య, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్‌తోనే సమగ్రాభివృద్ధి

జమ్మికుంట, నవంబర్22: బీఆర్ఎస్‌తోనే సమగ్రాభివృద్ధి జరుగుతున్నదని, నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డినే భారీ మెజార్టీలో గెలిపించుకోవాలని హుజూరాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, మండలి విప్ సోదరుడు పాడి ప్రతీక్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆయన జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాదిలో స్థానిక కౌన్సిలర్లు దయ్యాల శ్రీనివాస్, బోగం సుగుణ(వెంకటేశ్), నాయకులతో కలిసి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ప్రతీక్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఖాయమని పేర్కొన్నారు. మూడోసారి సీఎంగా కేసీఆరే ఉంటారని తెలిపారు. ఇక్కడ కూడా బీఆర్ఎస్ అభ్యర్థినే గెలిపించుకుందామని, హుజూరాబాద్‌లో గులాబీ జెండా ఎగరవేయాలని కోరారు. అంతేకాకుండా మున్సిపల్ పరిధిలోని పలు వార్డులు.. మండలంలోని అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు బుధవారం ప్రచారం జోరును పెంచారు. వాడల్లో తిరుగుతూ.. ఓటర్లను నేరుగా కలిశారు. బీఆర్ఎస్ హుజూరాబాద్ నియోజకవర్గ అభ్యర్థి కౌశిక్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఆయా ప్రచార కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలున్నారు.

ఇల్లందకుంట: వంతడుపులలో ప్రచారం చేస్తున్న సర్పంచ్ కంది దిలీప్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు

హుజూరాబాద్‌టౌన్: 5వ వార్డులో కరపత్రాలు పంచుతూ ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

నిలకడగా పత్తి ధరలు

జమ్మికుంట మార్కెట్‌లో క్వింటాల్ పత్తి ధర రూ.6800

జమ్మికుంట, నవంబర్22: జమ్మికుంట కాటన్ మార్కెట్ యార్డులో పత్తి ధరలు నిలకడగా ఉన్నాయి. బుధవారం క్వింటాల్ కాటన్ గరిష్ఠ ధర రూ.6800పలికింది. మార్కెట్‌కు 128వాహనాల్లో 1392 క్వింటాళ్ల విడి పత్తిని రైతులు తెచ్చారు. క్వింటాల్ పత్తికి గరిష్ఠ ధర రూ.6800, మోడల్ ధర రూ.6600, కనిష్ఠ ధర రూ.6100తో కొనుగోళ్లు జరిగాయి. సంచుల్లో 19క్వింటాళ్లు పత్తి రాగా, గరిష్ఠ ధర రూ.6400, మోడల్ ధర రూ.6200, కనిష్ఠ ధర రూ.5800తో వ్యాపారులు కొనుగోలు చేశారు. కొనుగోళ్లను మార్కెట్ కార్యదర్శి జీ రెడ్డినాయక్ పరిశీలించారు. ఇక్కడ మార్కెట్ అధికారులు యాకయ్య, లక్ష్మణ్, బాబా, వ్యాపారులు, అడ్డిదారులు, గుమస్తాలు, కార్మికులు, రైతులు, సిబ్బంది ఉన్నారు.

పత్తి కొనుగోళ్లను పరిశీలిస్తున్న మార్కెట్ కార్యదర్శి రెడ్డినాయక్

'సాయి' మార్గం అనుసరణీయం

- సత్యసాయి జయంతి వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు

పారిశుధ్య కార్మికురాలిని సన్మానిస్తున్న మున్సిపల్ చైర్మన్, తదితరులు

జమ్మికుంట, నవంబర్22: భగవాన్ శ్రీసత్యసాయి సేవా మార్గం అనుసరణీయమని, ఆయనను నిత్యం స్మరించుకోవాలని మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు పేర్కొన్నారు. సత్యసాయి సేవా సమితి కన్వీనర్ గన్ను సతీశ్‌కుమార్ ఆధ్వర్యంలో జమ్మికుంటలో భగవాన్ శ్రీసత్యసాయి 98వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా బుధవారం పాత మున్సిపల్ కార్యాలయం ఆవరణలో పారిశుధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. కార్మికులకు ప్రతి రోజూ ఆహార పదార్థాలను తీసుకెళ్లేందుకు ఉపయోగపడే టిఫిన్ బాక్సులు, వాటర్ బాటిల్స్, గ్లాసులు మున్సిపల్ చైర్మన్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ.. సత్యసాయి సేవా సమితి సామాజిక సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. అంతుకుముందు కార్మికులందరినీ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఇక్కడ బీఆర్ఎస్ నాయకుడు దేశిని కోటి, సత్యసాయి సేవాదళ్ సభ్యులు డాక్టర్ సత్యం, సావిత్రి, గౌరిశెట్టి సత్యనారాయణ, గన్ను ఉపేందర్, మురికి మహేందర్, చందా శివకుమార్, సేవకులు, తదితరులున్నారు.

'హుజూరాబాద్ గడ్డపై ఎగిరేది గులాబీ జెండానే'

మాట్లాడుతున్న ముదిరాజ్ మహాసభ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కొలిపాక సమ్మయ్యముదిరాజ్

హుజూరాబాద్‌టౌన్,నవంబర్22: హుజూరాబాద్ నియోజకవర్గంలో ఎప్పుడూ గులాబీ జెండానే ఎగురుతుందని, ఇతర పార్టీలకు ఇక్కడ చోటు లేదని ముదిరాజ్ మహాసభ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కొలిపాక సమ్మయ్యముదిరాజ్ తెలిపారు. బుధవారం స్థానిక బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన నాయకులతో కలిసి మాట్లాడారు. ఎంతో పరిణతి చెందిన నాయకుడిగా పాడి కౌశిక్‌రెడ్డి ప్రచారంలో దూసుకుపోతున్నారని, బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రజా సంక్షేమ పథకాలను చూసి ఆయనను గెలించాలని కోరారు. కాంగ్రెస్ నుంచి బరిలో నిలిచిన అభ్యర్థి ప్రణవ్ రాజకీయంగా మైనర్ అని సమ్మయ్య ఎద్దేవాచేశారు. హుజూరాబాద్‌లో కేసీఆర్ ఆశీర్వాదం సంపూర్ణంగా ఉన్న పాడి కౌశిక్‌రెడ్డి గెలుపును ఆపడం ఎవరి వల్ల కాదన్నారు. కేసీఆర్‌కు వెన్నుపోటు పొడిచి అక్రమ ఆస్తులు కూడబెట్టుకొని స్వలాభం కోసం కుళ్లు రాజకీయాలు చేస్తున్న ఈటల రాజేందర్‌కు ఈ సారి ఎన్నికల్లో ప్రజల నుంచి గుణపాఠం తప్పదని తెలిపారు. ఈసారి కూడా కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ మూడోసారి ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్నదని, కేసీఆర్ నాయకత్వమే తెలంగాణ ప్రజలకు శ్రీ రామరక్ష అని సమ్మయ్య ముదిరాజ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో హుజూరాబాద్ హనుమాన్ టెంపుల్ చైర్మన్ భూసారపు బాపురావు, బీఆర్ఎస్ సోషల్ మీడియా హుజూరాబాద్ కన్వీనర్ తులసి లక్ష్మణమూర్తి, మాజీ ఎంపీటీసీ పంజాల సదానందం, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మొలుగూరి ప్రభాకర్, అన్నయ్యలింగం, మొలుగు శ్రీనివాస్, బత్తిని సంపత్‌గౌడ్, శివారెడ్డి, అనుమండ్ల రాజిరెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్షా ప్యాడ్ల వితరణ

ట్రస్ట్ వితరణ చేసిన పరీక్షా ప్యాడ్లతో విద్యార్థులు

హుజూరాబాద్‌టౌన్, నవంబర్ 22: హుజూరాబాద్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(బాలికలు), జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(బాలురు)లలో పదో తరగతి చదువుతున్న 120 మంది విద్యార్థులకు బుధవారం గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ నిర్వాహకుడు గంగిశెట్టి జగదీశ్వర్(రిటైర్డ్ టీచర్) పరీక్ష ప్యాడ్లను ట్రస్ట్ వితరణ చేశారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ బాయ్స్ హైస్కూల్ హెచ్ఎం జి.సమ్మిరెడ్డి మాట్లాడుతూ, తల్లి పేరున ట్రస్ట్ ఏర్పాటు చేసి సమాజంలో పేదలకు సేవ చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు డీఎం శోభారాణి, బీ తిరుమల, జీ సమ్మిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.